దశ
నిజం.. నిర్భయంగా..

02
ఆదివారం
3-8-2025
WWW.
DASHANEWS
.COM



## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మహా ధర్నా

**దశ, పెద్ద అంబర్ పేట :** శనివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు ధర్నా చౌక్ దగ్గర, కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నా కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ నుంచి బిజెపి సీనియర్ నాయకులు బి ఎస్ పాపయ్య గౌడ్ , రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవారిక సభ్యుడు గూడెపు మధు గౌడ్ , బీజేపీ నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ , బీజేవైఎం నాయకులు కట్ట సాయి కిరణ్ గౌడ్ చెవుల శ్రీహరి , మున్సిపాలిటీ నుండి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాకు మద్దతు తెలిపారు.

# ట్రంప్ వ్యాఖ్యలపై దేశ ప్రజలకు మోడీ సమాధానం చెప్పాలి

❖ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్ పాకిస్తాన్ యుద్ధ విరమణ విషయంలో పదేపదే యుద్ధం నేనే ఆపేనంటున్న ట్రంప్ వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం భద్రాద్రి జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఎం జిల్లా వర్క్ షాప్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ పాకిస్తాన్ యుద్ధం నేనే ఆపేనని పదేపదే చెబుతున్నప్పటికీ అది అబద్ధమని రెండు దేశాల మధ్య సమస్యను మేమే పరిష్కరించుకుంటామని అమెరికా జోక్యం తగదని చెప్పడానికి ప్రధాని మోడీకి నోరు రావట్లేదని ఆయన విమర్శించారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు కూడా ట్రంప్ జోక్యం ఉందా లేదా అనే ప్రశ్నకు మోడీ సమాధానం చెప్పకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. ఇటీవల భారత్ పై సుంకాలు విధిస్తామని చెప్పినప్పటికీ అమెరికా విషయంలో నోరు మెదపడం లేదని




మరోవైపు బ్రిటన్ కూడా వాణిజ్య ఒప్పందం పేరుతో సుంకాలి విధిస్తుంటే మాట్లాడడం లేదని ఆరోపించారు. అనంతరం స్థానిక సమస్యలపై వారం రోజులపాటు జిల్లాలో సిపిఎం నిర్వహించిన సమస్యల అధ్యయన యాత్రల వివరాలను సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు వివరించారు. తమ అధ్యయనంలో భాగంగా వచ్చిన స్థానిక సమస్యలపై దశలవారి పోరాటాలు చేస్తామని ముందుగా జిల్లాలో ఉన్న సమస్యలను కలెక్టర్కు వివరిస్తామని తెలియజేశారు. అధికారులు ప్రభుత్వ స్పందనను బట్టి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ఎం.జ్యోతి అన్నవరపు సత్యనారాయణ కారం పుల్లయ్య బ్రహ్మాచారి లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాక్ష్యాలు ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలి

❖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** సాక్ష్యాలు ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జైలులో ఉన్న ముద్దాయిల కేసులను దశలవారీగా రోజువారిగా సాక్ష్యాలు ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలని వారెంట్లు ఉన్న పెండింగ్ కేసులు వెంట వెంటనే అమలు పరచాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఎం.రాజేందర్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, రెండవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవి కుమార్ సుపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు, ఏఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఏపిపిలు, జిల్లాలోని డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఫారెస్ట్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు నోడల్ ఆఫీసర్, కోర్టు లైజాన్ ఆఫీసర్లు పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## శ్రీ రాగా ప్లే స్కూల్లో ఫ్రెండ్ షిప్ డే వేడుకలు



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని మెదరబస్తిలో ఉన్న శ్రీ రాగా ప్లే స్కూల్ లో శనివారం ఫ్రెండ్ షిప్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లే స్కూల్ చిన్నారులతో ఫ్రెండ్షిప్ బ్యాండ్ లను క్లాస్ రూంలో ప్లే స్కూల్ స్టాఫ్ తయారు చేయించి వాటితోనే చిన్నారుల చేతులకు కట్టించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ మల్లారపు వరప్రసాద్ కవిత, ఉపాధ్యాయులు రాంబాబు, సర్వేశ్వర రావు, సురేష్ కుమార్, రాజ్కుమార్, బాలు, రమేష్, భువన, అనుష, రోహిణి, ముస్కాన్, మహేశ్వరి, శోభారాణి, కవిత, రేష్మా, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## రోంటాల బాబుకు కాంగ్రెస్ పార్టీ, ఘన నివాళి

**దశ,హుజురాబాద్:** హుజరాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ ఎమ్మార్పీఎస్ నాయకుడు, మాజీ అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ మరియు మాజీ వార్డు మెంబర్ రోంటాల బాబు (65) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం కన్నుమూశారు. పట్టణంలోని 29వ వార్డు గాంధీనగర్‌లో నివసించే ఆయన మృతితో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రోంటాల బాబు మరణ వార్త తెలుసుకున్న హుజరాబాద్ కు చెందిన పలువురు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.

## పీఎం శ్రీ పాఠశాలలో బోనాల ఉత్సవాలు



**దశ, అడ్డగూడూరు:** అడ్డగూడూర్ మండలం కోటమర్తి గ్రామంలోని పియం శ్రీ మండల ప్రాథమిక పాఠశాలలో బోనాల పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో పిల్లలు గ్రామ దేవతల వేషధారణ చేసి తెలంగాణ సంస్కృతిలో భాగమైన బోనాల పండుగ ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్.పి.హెచ్.ఎస్ అడ్డగూడూరు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నరసింహారెడ్డి గారు పాల్గొని బోనాల పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్కల వెంకటయ్య , ఉపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు , మందుల మమత,ముద్రబోయిన మమత, అబ్బతి అఖిల, రిటైర్డ్ ఉపాధ్యాయులు సోమ వీరయ్య గా తదితరులు పాల్గొన్నారు .

## గ్రంథాలయ చైర్మన్ వీరబాబుకి విద్యార్థుల సన్మానం



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయానికి నూతనంగా నియమితులైన గ్రంథాలయ చైర్మన్ వీరబాబుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ తన వంతు బాధ్యతను నిర్వహించి అన్ని సదుపాయాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి.మణి మృదుల పాఠకులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల కోసం సమగ్ర చట్టాలు రూపొందించాలి

❖ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి డిమాండ్



**దశ హుజురాబాద్ :** దేశంలో అన్నదాతల ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర రైతు చట్టాలను రూపొందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి వ్యవసాయాన్ని వదిలిపెట్టి వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి పలు డిమాండ్లను విన్నవించారు . ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వాసుదేవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలమారెడ్డి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, జిల్లా సహాయ కార్యదర్శులు శీలం అశోక్, జూనుతుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మహిళల ఉద్యోగుల భద్రతకు చర్యలు తీసుకోవాలి




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** సింగరేణిలో మహిళా సాధికారతకు గౌరవప్రదమైన ప్రాధాన్యం ఇవ్వాలని మహిళా ఉద్యోగుల భద్రతకు తగిన చర్యలు తక్షణమే తీసుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్ చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. కార్పొరేట్ ఏరియా పరిధిలో వర్క్‌షాప్ ఆవరణలో శనివారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ఫిట్ సెక్రటరీ రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్, వేజ్ బోర్డు సభ్యులు టీఎస్. పవన్ కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ స్టాండడైజేషన్ కమిటీ సభ్యులు బి.రామ్ సింగ్, యూనియన్ ఉపాధ్యక్షులు జీవి.కృష్ణారెడ్డి పాల్గొన్ని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి.మాధవ నాయక్, టిఎస్ పవన్ కుమార్, బి. రామ్ సింగ్, జీవీ కృష్ణారెడ్డి, మొగిలి పాక రవి, సంగం చందర్, రాజమౌళి, ఇసాక్, శ్యాంలాల్, ఇనుపనూరి నాగేశ్వరరావు, రాకేశ్, భీమా తదితరులు పాల్గొన్నారు.

## టీకా కేంద్రం ఆకస్మిక తనిఖీ పిల్లలకు టీకాలు వేయించాలి

❖ జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్



**దశ , హుజురాబాద్ :** తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సాజిదా కోరారు. శనివారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో ఏర్పాటు చేసిన టీకా కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ల నిల్వ, పంపిణీ విధానాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. టీకాలు వేయించుకున్న పిల్లల రికార్డులను కూడా ఆమె పరిశీలించారు. ఈ తనిఖీలో సింగపూర్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ డాక్టర్ కీర్తన, ఏఎన్ఎం వనిత, ఆశా వర్కర్లు రమాదేవి, అరుణ పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్య భవిష్యత్తుకు టీకాలు ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాల సేవలను ఉపయోగించుకోవాలని డాక్టర్ సాజిదా విజ్ఞప్తి చేశారు.

# కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలి

❖ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ఓయూ దశ:** యూనివర్సిటీలలో గత 30 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో అధ్యాపకులు పనిచేయడం అనేది చాలా అన్యాయం, దుర్మార్గమైనదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ యూనివర్సిటీల అభివృద్ధిలో కాంట్రాక్ట్ అధ్యాపకుల పాత్ర అనే అంశంపై పిజిఆర్ఆర్సిడిఈ సెమినార్ హాల్లో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో గడిచిన 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ అనే వ్యవస్థ లేకుండా చేస్తానని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్ కాంట్రాక్ట్ అధ్యాపకులకు న్యాయం చేయలేదని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాలపై



ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయకుండానే కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయిందన్నారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీ మేరకు అందర్నీ రెగ్యులర్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు విజయేందర్ రెడ్డి, పరశురాం డా. ధర్మ తేజ, డా. పరశురాం, డా. విజయేందర్ రెడ్డి, డా. భూమయ్య, డా. పందయ్యా, డా. కృష్ణయ్య, డా. శేఖర్ రెడ్డి, డా. మేడం రవి, డా.రవి, డా. సిహెచ్ వెంకటేష్, సురేష్ నాయక్, డా. శివారెడ్డి, డా. రామకృష్ణ, డా. కవిత, డా. చైతన్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ లో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గద్దర్ ద్వితీయ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

**ఓయూ దశ:** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి వేదికగా ఆగస్టు 6న జరిగే ద్వితీయ వర్ధంతి వేడుకలకు విద్యార్థులు, మేధావులు నాయకులు తరలిరావాలని గద్దర్ ఫౌండేషన్ ఫౌండర్,కార్యదర్శి సూర్య కుమార్ పిలుపునిచ్చారు.ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద గద్దరన్న ద్వితీయ వర్ధంతి పోస్టును గద్దర్ ఫౌండేషన్ సభ్యులు విద్యార్థుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా గద్దర్ ఫౌండేషన్ కార్యదర్శి సూర్యకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆగస్టు 6 మధ్యాహ్నం రెండు గంటలనుండి రాత్రి 10 గంటలవరకు కొనసాగుతుంది అన్నారు.ఈ సందర్భంగా మూడు పుస్తకాల ఆవిష్కరణ,రాష్ట్రంలోని కవుల,కళాకారుల రచనలు, కవితలు,పాటలను కూడా ఆవిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రో. కాసిం,ప్రో. కొండ నాగేశ్వరరావు, ఓయూ జేఏసీ నాయకులు కోట శ్రీనివాస్, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**నాచారం దశ:** విద్యార్థి దశ నుంచే విద్యాబుద్ధులతో పాటు నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. నాచారం ఇందిర పాఠశాలలో విద్యార్థులకు ఇన్వెస్టిట్యూర్ సేర్మని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సైనికుడు సంతోష్‌రెడ్డి, నాచారం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లు వెంకటయ్య, మైబెల్లి లు పాల్గొన్నారు. విద్యార్థులకు నాయకత్వ బాధ్యతలను అప్పగిస్తూ వారికి హెడ్ బాయ్, హెడ్ గర్ల్ బ్యాడ్జెస్ ను వారు అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని వారి వారి బాధ్యతలను వారు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ అన్వర్, అప్సర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ క్లెయిమ్డ్ మనీ 67 వేల కోట్లు

మొదటి పేజీ తరువాయి..

నిలుపుదల చేసే అధికారం అధికారులకు ఉంటుంది.పైన చెప్పుకున్న 67,000 కోట్లకు సంబంధించి ఇంతవరకు వివరాలు తమకు రాలేదని బ్యాంకులు చెబుతున్నాయి. 67,000 కోట్ల నిధులలో ప్రభుత్వ రంగ బ్యాంకులలో 58,330కోట్లు ఉన్నాయి.ప్రవేట్ రంగ బ్యాంకులలో 8673 కోట్లు ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 19329 కోట్లు ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 6910 కోట్లు ఉన్నాయి. కెనరా బ్యాంకులో 6278 కోట్లు ఉన్నాయి. ఐసిఐసిఐ బ్యాంకులో 2063 కోట్లు ఉన్నాయి. హెచ్డిఎఫ్సి బ్యాంకులో 1609 కోట్లు ఉన్నాయి. యాక్సిస్ బ్యాంకులో 1360 కోట్ల నిధులు ఉన్నాయి. ఈ నగదుకు సంబంధించి బ్యాంకుల వద్ద కొంతమేర ఆధారాలు ఉన్నప్పటికీ.. ఆధారాల ప్రకారం వెళ్తే సంబంధిత వ్యక్తులు అక్కడ లేనట్టు తెలుస్తోంది. అందువల్ల వీటిని అన్ క్లెయిమ్ డ్ నగదు అని కేంద్రం చెబుతోంది. మరి ఈ నగదును వచ్చే రోజుల్లో ఏం చేస్తారు.. ఎవరికి ఇస్తారు.. అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఈ కథనం చదివారు కాబట్టి.. ఆ నగదులో మీకు సంబంధించినవి ఏమైనా ఉంటే.. ఇప్పుడే ఆధారాలు చూపించి తెచ్చుకోండి.